# నవభూమి

జిల్లా అనుబంధం

07 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in






## కార్యకర్త కుటుంబం కోసం

# కూనంనేని

- ట్రాక్టర్ పై, కాలినడకన కుగ్రామానికి ఎమ్మెల్యే కూనంనేని
- గంద్రబంధం గిరిజన పల్లె సందర్శన
- సీనియర్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ
- సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

**కొత్తగూడెం(లక్ష్మీదేవిపల్లి) అక్టోబర్ 6 నవభూమి ప్రతినిధి:** రెండు కిలోమీటర్ల మేర కాలినడకన మరో రెండు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణించి గంద్రబంధం గ్రామాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేరుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంద్రబంధం గ్రామం మారుమూల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి భర్త తాటి రాధమ్మ భర్త సీనియర్ కార్యకర్త తాటి వెంకటేశ్వర్లు ఇటీవలే మృతి చెందారు. ఆదివారం అతని సంస్మరణ సభ హాజరై, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కూనంనేని ఓదార్చరు. అనంతరం గ్రామస్థులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గంద్రబంధం గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో తిరోగమిస్తోందని, గ్రామస్థుల గోడు పాటించుకోలేదని, గంద్రబంధం అనే గ్రామం ఉందన్న విషయాన్ని విస్మరించి నిర్లక్ష్యం చేశారన్నారు. కిన్నెరసాని రెండు వాగులకు మధ్యలో గ్రామం ఉండటం వలన ప్రతియేటా గ్రామం ముంపుకు గురవుతోందని, ఈ గ్రామాన్ని చింతకుంటకు సమీపంలోపి తరలించేందుకు చర్యలు చేపట్టాడతామన్నారు. ముంపు సమస్యను అక్కడినుంచి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామం తరలింపు వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తాన్నారు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, కంటెం సత్యనారాయణ, దేవరగట్ల రాంబాబు, జోగా రాజబాబు, లక్ష్మి నారాయణ, రాంబాబు, గ్రామస్థులు వున్నారు.



# నకిలీ విత్తనాల జోరు

- కోట్ల కు పడగలెత్తుతున్న ఫెర్టిలైజర్స్ యజమానులు
- పట్టించుకోనీ వ్యవసాయ శాఖ
- అయోమయంలో అన్నదాతలు



**గుండాల అక్టోబర్ 6 నవభూమి:** రైతులు దేశానికి వెన్నెముక అంటారు. రైతు ఏడ్చిన దేశం బాగుపడదు అంటారు. కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులు వలన ఫెర్టిలైజర్స్ యజమానులు కోట్ల కు పడగలెత్తుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఏజెన్సీలో నకిలీ విత్తనాలు సరఫరా జోరుగా సాగుతున్నాయి. అయిన వ్యవసాయ శాఖ అధికారులు కేసులు పెట్టిన పాపాన పోలేదు. ఈ సంవత్సరం పొడవునా యన్ కె30 మొక్కజొన్న విత్తనాలు వ్యాపారస్తులు దగ్గర కొనుగోలు చేశారు. చాల మంది రైతులు ఎప్పటిలాగే వేశారు. ఈ సంవత్సరం పూర్తిగా దిగుబడి తగ్గింది. దీనిపై ఫెర్టిలైజర్స్ వ్యాపారులును నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారనీ రైతులు వాపోతున్నారు. గుండాల లింగగూడెం, దేవలగూడెం, రోళ్లగడ్డ, మామకన్ను, రామానుజగూడెం ఆనంతోగు తదితర ప్రాంతాల్లో యన్ కే30 విత్తనాలు రైతులు జోరుగా వేశారు. కానీ మొక్కజొన్న కర్ర ఎదిగింది. కంకులు రాలేదు. కొన్ని చేలలో అరకొరగా చిన్న చిన్న కంకులు బుడతలుగా ఉన్నాయి. చేను చూసిన రైతులు గుండెలు బాదుకుంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం విత్తనాలు కొన్న వ్యాపారులును అడిగే పరిస్థితి లేదు. ప్రశ్నించే పరిస్థితి లేదు. అడిగితే పెట్టుబడులు ఎక్కడ పెట్టకుండా ఉంటారో అని రైతులు భయపడే పరిస్థితి ఏర్పడింది. మామకన్ను గ్రామంలో మర్మము రమేష్ తన 5 ఎకరాల్లో వేసిన మొక్కజొన్న చేనులో ఒక్క కంకి కూడా రాలేదు. ఇలాంటి చాలా గ్రామాల్లో ఉన్నాయని తెలుస్తుంది. కానీ బయటికి చెప్పే పరిస్థితి లేక అయోమయంలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు. గుండాల ఆళ్లపల్లి గ్రామాల్లో ఉన్న రాజకీయ పార్టీలు కూడా ఈ నకిలీ విత్తనాలపై ఎపుడు మాట్లాడిన దాఖలాలు లేవు. ఈ సంవత్సరం ఎక్కువ శాతం యన్ కే30 మొక్కజొన్న విత్తనాలు నకిలీ విత్తనాలు వేరే మొక్కజొన్న విత్తనాలలో కలిపి రైతులకు అంతగట్టినట్టూ తెలుస్తోంది. ఈ నకిలీ విత్తనాల దందా చాలా సంవత్సరాలు సాగుతున్న కూడా ఆదివాసీ రైతులు అమాయకత్వం ఆసరాగా చేసుకొని ఫెర్టిలైజర్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు దందా కొనసాగిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు, ప్రజలు విద్యావంతులు ఆరోపిస్తున్నారు. ఈ సంవత్సరం పూర్తిగా నకిలీ మొక్కజొన్న విత్తనాలు వలన మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మొక్కజొన్న కంకులు రాని రైతులు చేను సర్వే చేసి గుర్తించి తక్షణమే వ్యాపారి నుంచి నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

## సరిహద్దులు దాటుతున్న

# చౌక బియ్యం

**ఖమ్మం-కొత్తగూడెం-నవభూమిబ్యూరో:** రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు వీటిని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంది. ఈ బియ్యం జిల్లా, రాష్ట్ర సరిహద్దులు దాటి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవులకు చేరుతోంది.

అక్కడి నుంచి నౌకల్లో ఆఫ్రికా దేశాలకు దర్జాగా రవాణా అవుతోంది. బియ్యం మాఫియాలో రేషన్ డీలర్ల నుంచి అనేక మంది అక్రమ వ్యాపారులు, కొందరు మిల్లర్లు పాలుపంచుకుంటున్నారు. కార్డుదారులు చాలామంది ఉచిత బియ్యాన్ని రేషన్ డీలర్లకే ఇచ్చేసి కిలోకి రూ.5 చొప్పున తీసుకుంటున్నారు. డీలర్లు ఇలా పోగేసిన బియ్యాన్ని కొందరు అక్రమ వ్యాపారులు లారీల్లో ఓడరేవులకు తరలిస్తున్నారు. ఖమ్మంలో ఒక పేరుమోసిన వ్యాపారి, పొరుగున ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన మరో వ్యాపారి కలసి ఇలా ఉచిత బియ్యాన్ని సేకరించి లారీల్లో ఓడ రేవులకు తరలిస్తూ కొన్నేళ్లుగా రూ.కోట్లకు పడగలెత్తినట్లు తెలుస్తోంది. కొన్నాళ్ల క్రితం ఈ ఇద్దరు వ్యాపారులు విడిపోయినట్లు సమాచారం.

ఖమ్మంలోని బియ్యం వ్యాపారి ఒక ప్రముఖ రేషన్ డీలర్‌తో కలిసి అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన వ్యాపారి ఉన్నతాధికారులకు ఉప్పందిస్తున్నట్లు ఖమ్మంలోని అక్రమార్కులు అనుమానిస్తున్నారు. ఇటీవల కాలంలో బియ్యం లారీలు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పట్టుబడ్డాయి. ఖమ్మంలోని జంట వ్యాపారులు రూటు మార్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ఇలాంటి బియ్యం లారీలు ఖమ్మం జిల్లా మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లే సమయంలో అధికారులకు పట్టుబడుతున్నాయి. ఉచితంగా ఇచ్చే దొడ్డు బియ్యం తినేవారు తక్కువగా ఉన్నారు. అందుకే రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది.

### జిల్లాలో 129 కేసులు నమోదు

జిల్లాలో బియ్యం అక్రమ రవాణా, చౌకధరల దుకాణాల తనిఖీ తదితర సంఘటనల్లో పౌరసరఫరాలశాఖ అధికారులు ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు వరకు 129 కేసులు నమోదు చేశారు. 2264.48 క్వింటాళ్ల చౌక బియ్యం స్వాధీన పరుచుకున్నారు. ఇందులో బియ్యం అక్రమ తరలింపు సంఘటనల్లో 70 కేసులు నమోదయ్యాయి. రూ.16.30 లక్షల విలువైన బియ్యం, రూ.54.98 లక్షల విలువైన 26 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.



### బియ్యం అక్రమ రవాణాపై నిఘా

**చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి**

పీడీఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) బియ్యం అక్రమ రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేశాం. మా సిబ్బంది రాత్రిళ్లు సంచరిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ఖమ్మం జిల్లా మీదుగా ఏపీ లోకి అక్రమ బియ్యం తరలిస్తున్నారు. వాటిని నిలువరించేందుకు ప్రయత్నిస్తున్నాం. మరోవైపు పోలీసులు దాడులు జరుపుతున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 129 కేసులు నమోదు చేశాం. వాహనాలను పోలీస్ స్టేషన్లలో అప్పగించాం. కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాతే వాహనాలు విడిచిపెడుతున్నాం.

# ఉదారత చాటుకున్న భాగం ఫౌండేషన్ నిర్వాహకులు రాకేష్

## గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి 10 వేలు ఆర్థిక సాయం



**బోనకల్, నవభూమి, అక్టోబర్ 06**: భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పొదిలం రోహిత్ కి గుండెలో రంధ్ర ఉండటంతో ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకున్నాడు. చిన్నారి వివరాలు తెలుసుకున్న భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం సాయమందించేందుకు ముందుకొచ్చారు. అనుకున్నదే తడవుగా రోహిత్ ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భాగం రాకేష్ సేవ గుణాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రోత్సాహక నగదు బహుమతులతో పాటు పేదలకు నిత్యవసరాల పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమంలో అల్లిక కాశయ్య, ప్రభాకర్ మర్రిహరీష్, గోపి, వెంకటకృష్ణ, కార్తీక్, ప్రేమ్ పాల్గొన్నారు

# విద్యార్థులను సన్మానించిన నాయకులు



**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 6:** కల్లూరులో మెడికల్ సీట్లు సాధించిన పలువురు విద్యార్థులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృపా సత్య సువార్త చర్చి పాస్టర్ దయాకర్ కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్, షేక్ యాకూబ్ అలీ, బైర్ల కాంతారావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, దయాల కిషోర్ దత్, ఎండి అయూబ్, ఎనుముల రాము, కుంచాల గురవయ్య, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, అచ్చేపల్లి కిషోర్, ఉబ్బన బాబురావు, బొడ్డు తిరుపతిరావు, కల్లూరు కాంగ్రెస్ యువ నాయకుడు బొల్లం ఉపేందర్ గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంఘస్తులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి



**కొత్తగూడెం అక్టోబర్ 6 నవభూమి ప్రతినిధి–** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# లంకాసాగర్ పిహెచ్‌సిని సందర్శించిన హెల్త్ డైరెక్టర్.!





**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 6:** లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ బి. రవీందర్ నాయక్ సందర్శించారు. రోజువారి అవుట్ పేషెంట్ (ఓపి) మరియు ఇన్ పేషెంట్ (ఐపి) సేవల గురించి ఆరా తీశారు. ల్యాబ్‌లో జరుగుతున్న రక్త పరీక్షలు మరియు డ్రగ్ స్టోర్‌లో మందుల నిల్వ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఐ పి లో చేరిన రోగుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా గర్భిణి నమోదు లలో జిల్లా లో ప్రథమ స్థానంలో ఉన్నందుకు సిబ్బంది ని అభినందించారు. అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ ను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆశాలు, ఏఎన్ఎమ్స్ మరియు పర్యవేక్షణ సిబ్బందితో ఫీల్డ్ స్థాయి ఆరోగ్య కార్యక్రమాల గురించి చర్చించారు. ఆసుపత్రిలోని ఔషధ మరియు పూల ఉద్యానవనాన్ని పరిశీలించి, ఆరోగ్య సిబ్బందిని మెచ్చుకున్నారు. లంకాసాగర్ పిహెచ్సీకి ఎన్‌క్వాస్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డి ఎం హెచ్ ఓ సుబ్బారావు , కల్లూరు డివిజన్ డిప్యూటీడి ఎం హెచ్ ఓ సీతారాం , లంకాసాగర్ పి హెచ్ సి డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సౌమ్య, పూలమ్మ, సుగుణ, హెచ్ సి ఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వాసు, సూపర్ వైజర్ నాగేశ్వరావు ,పొట్టమ్మ, నిర్మల, బషీరుద్దీన్, ఏ ఎన్ ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం విస్మరిస్తే రాష్ట్రం వెనుకబాటే..!

## ■ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల



**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 5:** అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వెనుకబాటు గురవుతుందని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు చలమల విట్టల్ రావు అన్నారు ఆదివారం ఉప్పల చిలక గ్రామంలో శాఖ మహాసభ మామిళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో విట్టల్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో సంక్షేమం విస్మరిస్తే ఆ సమానతలు పెరిగి సమాజంలో అలజడలు జరుగుతాయన్నారు అభివృద్ధి లేకుంటే సంక్షేమానికి నిధులు కొరత ఉంటుందన్నారు రెండింటిని సమానంగా నిర్వర్తిస్తూ పాలన సాగాలన్నారు అది సిపిఐ ఎం కేరళలో సుసాధ్యం చేస్తుందని కొనియాడారు పాలకులకు ప్రజలు పోరాటాలతోనే చురకలు వేయాలన్నారు కమ్యూనిస్టులు పాలకుల లోపాలను ఎత్తిచూపి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చేస్తామన్నారు ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమల్లో జాప్యం జరుగుతుందని దీంతో ప్రజలు అసహనం పెరిగి పోరాటాలకు దారి తీస్తుందని హెచ్చరించారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి




రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీని గత ప్రభుత్వం సాగదీసి తగిన మూల్యం చెల్లించుకుందని ఆ తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని సూచించారు రైతులకు రుణమాఫీ రైతు భరోసా విడుదల చేయాలని కొత్త రేషన్ కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలను త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలులో తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు రాజకీయాలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కండ సత్యం ప్రజాసంఘాల నాయకుడు చిరంజీవి సభ్యులు బొమ్మ కంటి నాగేశ్వరరావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఉప్పల చిలక నూతన కార్యదర్శిగా జొన్నలగడ్డ రమణయ్య ను, సహాయ కార్యదర్శిగా బొమ్మ కంటి నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# టియుసిఐలో ఐఎఫ్టియు విలీన పోస్టర్ ఆవిష్కరణ

## ■ 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ




**గుండాల అక్టోబర్ 6 నవభూమి:** టియుసిఐ లో ఐ ఎఫ్ టి యు విలీన సభకు ముద్రించిన గోడ పత్రికను గుండాల మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ఐ ఎఫ్ టి యు గుండాల ఏరియా కమిటీ అధ్యక్షులు గడ్డం రమేష్, కోదూరి జగన్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగు టియుసిఐ లోకి, ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని, గుండాల మండల కేంద్రంలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటితరంగా కార్మికులను విజ్ఞప్తి చేశారు. 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో ఐఎఫ్టియుని విలీనం చేసి, కార్మికుల హక్కుల కోసం, దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్న తరుణంలో ఈ దాడిని ఎదుర్కొనేందుకు దేశంలో ఒక బలమైనటువంటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, కార్మిక హక్కుల కోసం బలమైనటువంటి ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండగా నిలవాలని, మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను కడు బానిసలు చేసే ఈ లేబర్ కోడ్ ను అమలు చేయకుండా దేశ వ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐ లోకి ఐ ఎఫ్ టి యు విలీనం అని అన్నారు. ఈ విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు, గుండాల మండల ఏరియా కమిటీ నాయకులు, మొక్క నరి, సాయి, మోకాళ్ళ పాపయ్య, విజయరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఓ దివ్యాంగుడు అభిమానంతో పెళ్లి కార్డుపై బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా ఛాయాచిత్రం

### గల్ల సత్యనారాయణపై తన అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు





**బోనకల్, నవభూమి, అక్టోబర్ 06:** మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన ఓ దివ్యాంగుడు బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పై తనకు ఉన్న ప్రేమాభిమానాలను తన పెళ్లి కార్డులో వినూత్నంగా చూపించాడు. తన అభిమాన నాయకుడు విలువలకు, మంచితనానికి మారుపేరైన బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ఫోటోలు తన పెళ్లి కార్డు ప ముద్రించాడు. దివ్యాంగుడు తాళ్లూరి కిరణ్ మాట్లాడుతూ..... ఖమ్మం జిల్లాలో నాలాంటి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలబడి దివ్యాంగులకు ఎంతోమందికి మేలు చేసే నిత్య కృషివలుడు, ప్రతినిత్యం ప్రజల సమస్యల మీద పోరాడుతూ బడుగు బలహీన వర్గాల సమస్యల పైన ఎన్నో పోరాటాలు చేసి ఏ సమస్య వచ్చిన నేనున్నానని చెప్పేసి మాకు ధైర్యం తెలిపిన మహా నాయకుడు బిజెపి జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ అని కొనియాడారు. అందుకే ఫోటోని తన పెళ్లి పత్రిక పై ఆయన ఫోటోను ముద్రించుకోవడం ఆనందంగా భావిస్తారని తెలియజేశారు.

# భజరంగ్ దళ్ ఆయుధ పూజ



**రుద్రంపూర్ అక్టోబర్ 6 నవభూమి:** చుంచుపల్లి ప్రకాండలోని తిలక్ నగర్‌లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజలో విశేషమైన వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుధ పూజ యొక్క ప్రత్యేకతను గురించి మాట్లాడటానికి బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్ మరియు విశ్వహిందూ పరిషత్ చుంచుపల్లి ప్రఖండ కార్యదర్శి పులికంటి వెంకటేశ్వర్లు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా సహాయ సంయోజక కూషణ సాగర్, చుంచుపల్లి ప్రకాండ సంయోజక సీరా మహేష్, తదితర కార్యకర్తలు అయిన రితీష్, అజయ్, సాయి కిరణ్, పవన్, మిట్టు, సురేష్, హర్షు, ప్రశాంత్, వినయ్, అరుణ్, పారిష్, నిఖిల్, బాల్‌రాజ్, ప్రేమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సాంఘిక మరియు సాంస్కృతిక సాంద్రతను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంటూ, భక్తులు ఆకాంక్షలను వ్యక్తం చేశారు.

# కబ్జా చేస్తే ఆ ఇల్లు కూల్చివేస్తామని హెచ్చరించారు: ఫసి ఆరోపణ

**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి–** హైడ్రో పేరుతో మూసీ నదికి అప్లై చేయడం కబ్జా చేయడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ పార్టీ నేతలే కబ్జాలకు పాల్పడి చెరువులను కుంటలను మాయం చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ ఆరోపించారు ఏసిగాడ్స్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాత్రికి వెళుతూ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్ రెడ్డి పై ఆరోపణ చేయడం సబబు కాదని ఆయన అన్నారు ఒకప్పుడు కేటీఆర్ మోసి నదిని పై కబ్జా చేస్తే ఆ ఇల్లు కూల్చివేస్తామని హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు రాష్ట్ర మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ హైడ్రా పేరుతో రాష్ట్రాన్ని సుందరీకరణ చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ వారు లేనిపోని ఆరోపణ చేయడం సబబు కాదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ వారు చేసే ఆరోపణ మానుకోవాలని ఆయన చెప్పారు ప్రజలకు మంచి పనులు చేస్తుంటే గిట్టనికొందరు ఆరోపణ..

# అసంఘటిత రంగ కార్మికులకు అండగా సిపిఎం



**గార్ల, నవభూమి, అక్టోబర్ 6:** అసంఘటిత రంగాల కార్మికులకు అండగా నిలిచి వారి హక్కుల పోరాటంలో సిపిఎం పార్టీ అండగా నిలుస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అన్నారు. గార్ల వర్తక సంఘం భవనంలో వీరాస్వామి, ప్రవీణ్, మల్లయ్య,సర్వర్ ల అధ్యక్షత వర్గంగా ఆదివారం నిర్వహించిన సిపిఎం నాలుగు హమాలీ శాఖల మహాసభలో మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీ లకు వెన్నుదన్నుగా నిలుస్తున్న సిపిఎం పేదల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు.హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంపుదల కు పోరాటాలు చేయడంలో సిపిఎం పాత్ర కీలకమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను నిత్యం బస్తాలు మోస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న హమాలీ కార్మికులకు ప్రత్యేక కోటలో పథకాలు అందించాలని,హమాలీ లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సిపియం పోరాట స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపియం గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముందుగా ఇటీవల మృతి చెందిన సిపియం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బుద్ద దేవ్ భట్టాచార్య ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎర్ర జెండాను సినియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఆవిష్కరించారు.ఈ మహసభలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా,మండల నాయకులు కందునూరి కవితా, భూక్య హరి నాయక్, వి.వెంకటేశ్వర్లు,కె.ఈశ్వర్ లింగం, యం.నాగమణి, నాయకులు అలవాల రామకృష్ణ, జి.వీరభద్రం, వి.కొండయ్య, వి.ఇస్తారి,సర్వయ్య,ప్రవీణ్, సర్వర్, మల్లయ్య,కె మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజం



**గార్ల, నవభూమి,అక్టోబర్ 6:** క్రీడా పోటీల్లో గెలుపు ఓటమి సహజమని, క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని గార్ల -బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. గార్ల మండల పరిధిలోని మద్రిగూడెం శివారులోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి మినీ క్రీడా మైదానంలో గార్ల బయ్యారం సర్కిల్ పోలీస్, గార్ల, బయ్యారం విలేకరులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆదివారం నిర్వహించారు. ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గిన గార్ల ప్రెస్ టీం బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేపట్టిన పోలీస్ టీం 10 ఓవర్లకు గాను 90 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన గార్ల ప్రెస్ టీం 46 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. బయ్యారం ప్రెస్ పోలీస్ టీమ్ కు జరిగిన మ్యాచ్ లో పోలీస్ టీం 86 పరుగులు తీసి 4 వికెట్లతో నష్టపోగా 9 ఓవర్లలో 4 బంతులు మిగలగా రెండు బంతులలో 6 వికెట్ల తేడాతో బయ్యారం ప్రెస్ జట్టు విజయాన్ని సాధించారు. ప్రథమ స్థానంలో నిలిచిన బయ్యారం ప్రెస్ టీంకు ద్వితీయ స్థానంలో నిలిచిన పోలీస్ టీం కు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను కైవసం చేసుకున్న బయ్యారం ఎస్సై తిరుపతికి సీఐ రవికుమార్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోద పడతాయని స్నేహపూర్వక ఈ క్రికెట్ మ్యాచ్ లో ఓటమి పొందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందినందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం ఎస్ఐ లు జీనత్ కుమార్, తిరుపతి, సిబ్బంది గార్ల, బయ్యారం ప్రెస్ టీం సభ్యులు సోమయ్య, సురేందర్, సతీష్, సంపసాల వెంకటేశ్వర్లు, నీలం శ్రీనివాస్, వెంకట్ రమణ ప్రశాంత్ రాము శ్రీకాంత్, మండల రవి, ప్రభాకర్ రెడ్డి, సింగార రమేష్, ఇంద్రారెడ్డి, రాజేష్, థామస్, జనార్ధన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం

- వరద ప్రాంతాల్లో వైద్య సేవలు సంతృప్తికరం
- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్





**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 6 :** సీజనల్ వ్యాధుల నివారణలో, వరద ప్రాంతాల్లో వైద్య సహాయం అందించిన తీరు అభినందనీయమని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ అన్నారు. ఆదివారం సత్తుపల్లి వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ ను సందర్శించారు. వార్డుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వైద్యులు దేశ సరిహద్దుల్లో సోల్జర్ లాగానే ఇటీవల వచ్చిన వరద లో సేవలందించారని కొనియాడారు. డాక్టర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి వ్యాధులు ప్రబలకుండా అరికట్టారన్నారు. వైద్య శాఖలో ఉన్న ఖాళీలను జాబ్ క్యాలెండర్ ఆధారంగా భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని వైద్య విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. సత్తుపల్లి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని విలేకరులు ఆయన దృష్టికి తేగా త్వరలోనే ఖాళీలు పూరిస్తామన్నారు. అత్యవసర వైద్యులను నియమించుకు నేందుకు జిల్లా కలెక్టర్, డి ఎం అండ్ హెచ్ ఓ కు అధికారాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే స్టాఫ్ నర్స్ లో భర్తీ జరిగిందని, త్వరలోనే ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఇతర వైద్య సిబ్బందిని నియమిస్తామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రణాళికా పద్ధతిగా పనిచేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లోని సబ్ సెంటర్స్ లో అంబులెన్సులనుఏర్పాటు చేస్తామన్నారు. వీటిలో ద్విచక్ర వాహన అంబులెన్సులు కూడా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది వచ్చిన సీజనల్ జ్వరాల్లో చికెన్ గున్యా లేదన్నారు.2019లో ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదయా అన్నారు. ఆ తర్వాత 2020 కోవిడ్ కారణంగా జ్వరాలు సంఖ్య తగ్గిందన్నారు. 2021 నుంచి ఇప్పటివరకు జ్వరాలు బాగా తగ్గిపోయాయన్నారు. ఎక్కువగా వాతావరణంలో వచ్చే మార్పులకు కారణంగానే డెంగ్యూ, మలేరియా, స్వైన్ ఫ్లూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి జ్వరాలు వస్తుంటాయన్నారు. ప్రజలు అప్రమత్త జ్వరాల తగ్గుదకులకు కారణం అవుతుందన్నారు. నివాస ప్రాంతాల్లో, చుట్టుపక్కల మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట ఖమ్మం ఇన్చార్జ్ డిఎం నుండి సుబ్బారావు కల్లూరు డిప్యూటీ డిఎంహెచ్వో సీతారాం ఆస్పత్రి సూపరిండెంట్ కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సారపాకలో ఈఎస్ఐకి శాశ్వత బిల్డింగ్ నిర్మించాలి



**బూర్గంపాడు అక్టోబర్ 6 నవభూమి:** బూర్గంపహాడ్ మండల పరిధిలో ఆదివారం సారపాక లో ఈఎస్ఐ ఆసుపత్రి ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి %డ%శిక్షణ మరియు ఫ్యాక్టరీల ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్. ఈ సందర్భముగా ఐ న్ టీ యూ సి, టీ ఎన్ టీ యూ సి మిత్రపక్షాల నాయకులు యారం పిచ్చిరెడ్డి, గొనె రామారావు, కనకమేడలా హరి ప్రసాద్ లు మర్యాదపుర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సారపాకలో ఈఎస్ఐ ఆసుపత్రిలో కనీస అవసరాల గురించి, సారపాక ఈఎస్ఐ పరిధిలో దాదాపు 30 వేలకు పైన కార్మికులు ఆధారపడి ఉన్నారని, సారపాకలో ఈఎస్ఐ కి శాశ్వత బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని, పూర్తి స్థాయిలో 24 గంటలు వైద్య సేవలు అందే విధంగా డాక్టర్స్ ఉంచాలని, అలాగే అంబులెన్స్ సౌకర్యము కల్పించాలని, భద్రాచలంలో ప్రముఖ ఆసుపత్రులకు అనుసంధానం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఎన్ టీ కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షుడు ఉర్లుగొండ వీరన్న, ఇతర కాంట్రాక్టు కార్మిక సంఘాలు నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పిటిసి పైడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట అక్టోబర్ 6 నవభూమి:** ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దమ్మపేట మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ను వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆదివారం పరామర్శించారు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. వారి వెంట దారా యుగంధర్, మాజీ ఎంపీటీసీ అజయ్, బుడే, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు, పాకనాటి శ్రీను, నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, నాగరాజు, రాజు తదితరులు ఉన్నారు.

# పేస్ యాప్ అటెండన్స్‌ను తొలిగించాలి: బిఎన్ఆర్

**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 6:** మెడికల్ మరియు ఆరోగ్య సిబ్బందికి పేస్ యాప్ అటెండెన్స్ ను తక్షణమే తొలిగించాల్సిందిగా స్టేట్ జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్ 1 బి. నాగేశ్వరావు హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ కు ఆదివారం మెమోరాండంను అందజేశారు. లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన నాయక్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పోలమ్మ, బషీరుద్దీన్, సుగుణ దేవి, నిర్మల, పొట్టమ్మ, బేగ్, కుమారి నాగమణి పాల్గొన్నారు.



# పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదాం

- ఇజ్రాయిల్ దుశ్చర్యలను భారతసమాజం ఖండించాలి
- వామపక్షాల సమావేశంలో వామపక్షాల జిల్లా నేతలు
- నేడు జిల్లాకేంద్రంలో నిరసన కార్యక్రమం



**కొత్తగూడెం అక్టోబర్ 6 నవభూమి ప్రతినిధి:** పాలస్తీనా ప్రజలకు అండగా, ఇజ్రాయిల్ దుశ్చర్యలను భారత సమాజం ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ ఆదివారం జరిగిన వామపక్షాల సంయుక్త సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై మారణహెూమం రోజురోజుకు తీవ్రతరమవుతోందని, ఏడాదిగా వందలాదిమంది పాలస్తీనా ప్రజలు మృతవాత పడుతున్నారని అన్నారు. అంతర్జాతీయ చట్టాలు, మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయిల్ రాజ్య హింసం విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విస్తరణవాద స్వభావాన్ని సంతరించుకున్న ఈ దాడులను కండించాలని, పాలస్తీనాలో న్యాయం కోసం పోరాటానికి ప్రపంచ దేశాలు అవిశ్రాంతంగా అలుపెరగని పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, ఇతర ప్రగతిశీల వ్యక్తులు, సంఘాలు సంఘీభావం తెలపాలని కోరారు. కేంద్రప్రభుత్వం ఈ వివాదంపై స్పష్టమైన ప్రకటన చేసి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలకోరారు. వామపక్షాల జాతీయ కమిటీలు, సమితీల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఎమ్మెల్ చంద్రన్నవర్గం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వర్ రావు సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వామపక్షాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వంగ వెంకట్, భూక్యా రమేష్, మోతుకూరి మల్లికార్జునరావు, కె రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శ్రద్దతో ఏజెన్సీలో మహిళలకు చీరలు పంపిణి చేయాలి

- ఐటీడీఏ పిఓ రాహుల్



**భద్రాచలం అక్టోబర్ 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ హ్యాండ్లూమ్ కోపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారా సరఫరా చేసిన చీరలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి ఏజెన్సీ ఏరియాలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని 18 సంవత్సరములు దాటిన మహిళలకు తప్పనిసరిగా అందే విధంగా మండలాల వారీగా నియమితులైన ప్రత్యేక అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని చీరలు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.

రాహుల్ ఒక ప్రకటనలో కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ మండలాలలోని మహిళా స్వయం శక్తి గ్రూప్ మహిళలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఐకెపి ఏపిఎంల సహకారంతో గిరిజన లబ్ధిదారులను గుర్తించి చీరల పంపిణీ సక్రమంగా జరగాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు 1,80,642 చీరలు, 18 సంవత్సరాలు దాటిన గిరిజన మహిళలకు 1,48,263 మంది లబ్ధిదారులకు చీరల పంపిణీ చేస్తామన్నారు. డిఎం జిసిసి భద్రాచలం సమ్మయ్య, ఆళ్లపల్లి, గుండాల, కరకగూడెం, పినపాక మండలాలకు, ఐటీడీఏ ఏడి అగ్రికల్చర్ భాస్కరన్,అశ్వరావుపేట, అశ్వాపురం, మణుగూరు మండలాలకు, ఉదయ్ కుమార్ ఉద్యానవన అధికారి ఐటీడీఏ, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి మండలాలకు, ఐటీడీఏ జేడీఎం హరికృష్ణ జూలూరుపాడు, సుజాతనగర్ మండలాలకు, ఐటీడీఏ ఏసీఎంవో రమణయ్య దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాలకు, మధుకర్ డి ఈ పాల్వంచ, చంద్రుగొండ, లక్ష్మీదేవి పల్లి, ములకలపల్లి మండలాలకు, ఇల్లందు ఏ టి డి ఓ రాధమ్మ టేకులపల్లి, ఇల్లందు మండలాలకు, ఏటీడీవో దమ్మపేట చంద్రమోహన్ కొత్తగూడెం, దమ్మపేట ,పాల్వంచ మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని అన్నారు. సంబంధిత మండలాల తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి ఏపిఎం ల ద్వారా ఆయా మండలాలలోని గ్రామాలలో చీరల పంపిణీ చేయాలని అన్నారు.

# పేద ప్రజలకు అండగా ఉండేది సిపిఎం మాత్రమే

**చంద్రుగొండ అక్టోబర్ 6 నవభూమి:** మండలంలోని గుర్రాయిగూడెం గ్రామ శాఖ మహాసభ కాకా సీత మాజీ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మహాసభ పతాకావిష్కరణ అనంతరం సంతాపం ప్రకటించి శాఖ మహాసభను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఆయిలూరి రామిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఆకలి, దుర్భర దారిద్రం, పేదరికం ఒకపక్క పరిఢమిస్తుంటే అంబానీ, అధానీలకు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వాలు చేస్తున్నాయని పేదలను పట్టించుకోకపోగా ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం జరుగుతుంది. దీనివలన దేశం విచ్ఛిన్నం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఐక్యంగా ఏర్పడి ప్రజా సమస్యలను పోరాటాల ద్వారా పరిష్కరించుకోవాలని లేకపోతే దేశంలో అలజడులు ఏర్పడే అవకాశం ఉందని వారు అన్నారు. సీతారాం ఏచూరి మరణం దేశ వామపక్ష ఉద్యమాలకే తీరని లోటు అని వారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో పలు సమస్యలతో కూడిన తీర్మానాలు రూపొందించడం



జరిగింది. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి పక్క ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఈ సమస్యలు పరిష్కారం కోసం దశల వారి పోరాటాలు ఆందోళనలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ తూరుపాక. శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు. విపర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి. రాజా, గుర్రాయి గూడెం పార్టీ శాఖ మాజీ కార్యదర్శి పొట్టేటి. శ్రీనివాసరెడ్డి, కాకా హనుమంతరావు, కాకా వీరస్వామి, గుర్రాయి గూడెం శాఖ సభ్యులు పాల్గొనడం జరిగింది..

# భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా లేళ్ళ





**జూలురుపాడు,అక్టోబర్ 06 ( నవభూమి ప్రతినిధి)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంలో నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది.జూలురుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.జిల్లా అధ్యక్షులు గా అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆది నారాయణ అధ్యక్షులు గా జిల్లా కార్యవర్గ ఎంపిక జరిగింది. బాధ్యతల స్వీకరణ కార్య క్రమానికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ క్రిష్టఫర్ బాబు, రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ నుండి హనుమంత రాజు, రాష్ట్ర క్రీడా సాధికారత సంస్థ ప్రతినిధిగా తిరుమల రావు హాజరయ్యారు.ఆదివారం కొత్తగూడెం లో ఒక వేడుకల మందిరంలో బాధ్యతల స్వీకరణ కార్య క్రమం జరిగింది. లేళ్ల వెంకట రెడ్డి కి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి అభినందించారు. సమాచారం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ కావటంతో పలువురు అభినందిస్తున్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నూతన కార్యవర్గం






**కొత్తగూడెం అక్టోబర్ 6 నవభూమి ప్రతినిధి:** అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు . లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ళ లో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ లో జిల్లా నూతన కార్యవర్గాన్ని 13 మందితో ఎన్నుకున్నారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ ప్రకటించారు. అధ్యక్షునిగా ఉప్పరబోయిన రాంమూర్తి, ఉపాధ్యక్షునిగా పెనక రామస్వామి, ప్రధాన కార్యదర్శి కొమరం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి పూనేం సమ్మయ్య, కోశాధికారి సనప క్రిష్ణ, కార్యవర్గ సభ్యులుగా బుచ్చిరాజు, లక్క, మంచినీళ్ళ భాస్కర్, సుగుణ, ఉమ, సోడి జోగయ్య, ఈ కౌన్సిల్ లో పలు తీర్మానాలు అమోదించారు

# రాజేంద్రనగర్‌లో ప్రమాదకర బైక్ రేసింగ్

**రాజేంద్రనగర్ అక్టోబర్ 06 (నవభూమి)** రోడ్ల పై స్పోర్ట్స్ బైక్ తో రయ్ రయ్ మంటూ ప్రమాద కరమైన స్టంట్స్ చేస్తున్న యువకులను ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకొని స్పోర్ట్స్ బైక్స్ ను సీజ్ చేశారు.ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంరంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం డైరీ ఫాం వద్ద ఆదివారం మితిమీరిన వేగం తో బైక్ రేసింగ్ కు పాల్పడుతున్న యువ రేసర్లను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు.

# ఏఐటీయూసీ అంగన్వాడీ అసోసియేషన్‌లో చేరిన టీచర్స్






**పాల్వంచ టౌన్ అక్టోబర్ 6 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఎమ్మెల్యే కునేంనేని సాంబశివరావు కార్మికులసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అసంబ్లీ లో అంగన్వాడీ ల సమస్య లపై గళం వినిపించడం పట్ల ఆకర్షణ తో ఆదివారం పాల్వంచ ఏఐటీయూసీ కార్యాలయం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ఏ ఐ టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం సమక్షంలో ఏఐటీయూసీ లోపాల్వంచ కి చెందిన అంగన్వాడీ టీచెర్స్ హెల్పర్స్ చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా లో ఏఐటీయూసీ 1920 లో ఆవిర్భవించిన ఏకైక మొట్టమొదటి కార్మిక సంఘము అని ఎంతో మంది స్వతంత్ర సమరయోధులు వి వి గిరి, లాల లజపతి రాయ్, జవర్ లాల్ నెహ్రూ, ఇంద్రజిత్ గుప్తా, ఏబి బర్ధన్, లాంటి గొప్ప నాయకులు ఏఐటీయూసీ కి నాయకత్వం వహించారు అని, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి చట్టాలు సాధించిన చారిత్రిక సంఘముఅని అన్నారు. అంగన్వాడీ టీచర్ లకు హెల్పర్స్ కు మెరుగైన వేతనాలు. ఉద్యోగ భద్రత, కోసం ఏఐటీయూసీ పోరాటం చేస్తుంది అని, అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోనే మణి సమక్షంలో మంజుల. దుర్గ, స్వర్ణ, వెంకటరమణ, తో పాటు 20 మంది ఏఐటీయూసీ చేరినారు.

ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు,గిరి, కృష్ణ, సరోజని, సోయం రాజ్యలక్ష్మి, వెంకటరమణ, శ్రీదేవి, రాద, రాణి, నాగమణి, శాంత, సుమ, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా నవరాత్రోత్సవాలు

■ అన్నపూర్ణాదేవి అలంకారంతో అమ్మవారి దర్శనం







**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 6:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన స్వయంభు జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా పండుగను పురస్క రించుకొని జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు ఎంతో వైభవంగా జరుగుతున్నా యని ఆలయ ప్రధాన అర్చ కులు ఉప్పలశ్రీనివాస్ శర్మ తెలిపారు.నాలుగవ రోజు ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం 5 గంటల నుండి వేద పండితుల ఆధ్వర్యంలో నిత్య పూజకార్య క్రమములు,హెూమములు నిర్వహించారు.ఉదయం 10 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద అర్చకులు మార్తీ రఘురామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుంకుమార్చన కార్య క్రమంలో 80 మంది జమలాపురం గ్రామ మహిళలు,భక్తులు పాల్గొన్నారు.అర్చకులు రఘురామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ ఈ నవరాత్రులలో అమ్మవారిని పూజిస్తే సర్వవిధ సౌభాగ్యాలు సిద్ధిస్తాయని అన్నారు.11 గంటల నుండి నవగ్రహ హెూమం, గో పూజలు నిర్వహించారు.దుర్గాదేవి అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారం చేసి భక్తులకు దర్శనం ఇచ్చినారు.స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.ఈరోజు మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది స్వామి వారి అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,పర్యవేక్షకులు కే విజయ కుమారి,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ , ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ దంపతులు,వేద పండితులు ,అర్చకులు, సిబ్బంది,భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





**ములకలపల్లి అక్టోబర్ 6 నవభూమి:** ములకలపల్లి మండలంలో అశ్వారావు పేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు పర్యటించారు. ఈ ఈ సందర్భంగా ముందుగా సీతారాంపురం పంచాయతీ,అన్నారం గ్రామంలో పోడియం నారాయణ దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మూకమామిడి పంచాయతీ వె౦౦గరాలగ౦వ్వ గ్రామంలో గడ్డం వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొరాంపూడి అప్పారావు,కీసరి వెంకటేశ్వర్లు, గడ్డం నతానిల్, గడ్డం భవాని, గంగవరపు సుధాకర్, తాటి రవి, భూక్యా ధర్మ, బొర్రా సుధాకర్, దుబ్బ రామకృష్ణ, కోర్స దుర్గారావు, సడియం శ్రీను, సాదే శ్రీను, కుదప శివయ్య, పోడియం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో మహా అన్నదాన కార్యక్రమం



**చింతకాని, నవభూమి, అక్టోబర్ 6:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి బొడ్రాయి సెంటర్ దుర్గాదేవి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లింగం ప్రభాకర్- సుగుణ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లింగం ప్రభాకర్ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక వనరులు సమకూరుస్తూ దుర్గాదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని కొనియాడారు. తన కుమారుడు లింగం స్టాలిన్ విదేశాల్లో ఉన్న ప్రతి నవరాత్రోత్సవాలకు స్వగ్రామం పందిళ్ళపల్లి వచ్చి తన తండ్రి పేరును అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. పందిళ్ళపల్లి గ్రామం కుల, మతాలకు అతీతమని సోదర భావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, లింగం రాంబాబు, లింగం వెంకటేశ్వర్లు, అలవాల నాగేశ్వరరావు, లింగం కోటేశ్వరరావు లింగం స్టాలిన్, నంబూరు జనార్దన్ రావు, ఎడ్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు వేల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఏజె రమేష్,**





**పాల్వంచ టౌన్ అక్టోబర్ 6 నవభూమి ప్రతినిధి:** హామలి వృత్తి శాఖ మహాసభ అల్లూరి సెంటర్ మంచికంటిభవన్ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హామలి కార్మికులు దేశ నిర్మాణంలో ఒక ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నారని ప్రభుత్వాలు, యజమానులు వారిని మూటలు మోసేవారిగా భావిస్తున్నారని ఇది సరైంది కాదని వారు సరుకు రవాణాలో ఒక ముఖ్యపాత్ర పోషిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి పాటు పడుతున్నారని ఆయన అన్నారు. 20 సంవత్సరాల వయస్సులో వృత్తిలోకి వచ్చి 60 సంవత్సరాలు వయస్సు వరకు పనిచేస్తున్నారని వారికి పీఎఫ్ గాని ఇతర సౌకర్యాలు లేవని పని చేసినంతవరకు కుటుంబం నిర్వహణ సాగుతున్నది వారి వయస్సు, నిత్యం బరువులు మోయడం వలన మోకాళ్ళు, వెన్నుపూస అరిగిపోయి అనేకసమస్యలు ఎదుర్కొంటున్నారు. అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కావున వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి హామలీలకు వెలిఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని 60 సంవత్సరాలు నిండిన ప్రతి హామాలికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అదే విధంగా వారికి ఆరోగ్య రక్షణకు ప్రత్యేక హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దొడ్డా రవికుమార్,పట్టణ కమిటీ సభ్యులు కె.సత్య, పి తులసిరాం, ఏ.రాములు, శాఖ కార్యదర్శి పి గట్టయ్య, ఈర్ల గట్టయ్య, సంతోష్, సదానందం,సురేందర్ మల్లయ్య, రాజు పాల్గొన్నారు

# శత్రువు ఒక్కడైనా ఎక్కువే.. మిత్రులు వందమంది ఉన్నా తక్కువే

■ రామనంద గురూజీ ప్రవచనం



స్నేహం గురించి రామానంద గురూజీ ప్రవచనం ఎలా కొనసాగింది.జీవితంలో మనం ఏర్పరచుకునే బంధాలన్నీ అవసరార్ధమైనవే... స్నేహ బంధం వాటికి అతీతమైంది. ఏ స్వార్థమూ లేకుండా సహజంగా ఏర్పడే గాఢానుబంధమది. అంతరాలు, అంతస్తుల ప్రస్తావన లేకుండా ఒకరి భుజంపై ఒకరు చేయివేసి ఆప్యాయతల కలబోతతో కలిసి నడవగలిగే సయోధ్య స్నేహితులకే సొంతం. 'నాకేంటి... నా మిత్రుడున్నాడు' అనే ఓ భరోసా ఆపద సమయంలో ఎంతో ఊరటనిస్తుంది. వాస్తవానికి, మనిషికి ఆపదలు రావడమూ ఒక్కోసారి మంచిదే. ఆ తరుణంలో అండగా ఉండి ఆదుకునే సన్మిత్రులెవరో స్పష్టమవుతుంది. స్వచ్ఛమైన స్నేహం సంకుచితత్వానికి దూరంగా, ఆత్మీయతకు దగ్గరగా ఉంటుంది. జీవన వికాసానికి అది శ్వాసగా నిలుస్తుంది. శత్రువు ఒక్కడైనా ఎక్కువే! కానీ, మిత్రులు వందమంది ఉన్నా తక్కువే. వియ్యానికైనా, కయ్యానికైనా సమ ఉజ్జీలు కావాలి. కానీ నెయ్యానికి... అంటే స్నేహానికి ఆ నియమం వర్తించదు. పవిత్ర హృదయంతో ఎవరు, ఎవరితోనైనా స్నేహం చేయవచ్చు. సృష్టి అనే వృక్షాన్ని ఆశ్రయించి జీవాత్మ పరమాత్మ అనే రెండు పక్షులు సాహచర్యం చేస్తాయి. మిత్ర ధర్మాన్ని కొనసాగిస్తాయని వేదసూక్తం పేర్కొంటోంది.

మధురమైన మైత్రీ బంధం జీవాత్మ, పరమాత్మల నుంచే సృష్టిలో ఆరంభమవు తుంది. స్నేహ భావ పరిమళాలు ప్రతి వ్యక్తిలోనూ పరిఢవిల్లాలని అధర్వణ వేదంలోని సౌమనస్య సూక్తం ఆకాంక్షించింది. హే భగవాన్...సమస్త ప్రకృతి మాకు స్నేహితుడిలా సహకరించాలి. ఎవరివల్లా ఎలాంటి ఆపదా మాకు సంభవించకూడదు.

మాకు రాత్రి పగలు ఎలాంటి భీతి ఉండకూడదు. దిశలన్నీ ఆప్తులై మాకు చేయూతనివ్వాలి. సర్వకాల్లో సర్వావస్థల్లోనూ మేము సుభిక్షంగా ఉండాలి అని వేదం పరమాత్మకు విన్నవించింది. స్నేహం చేయడమూ గొప్పకళ. అయితే స్నేహం పేరిట చెలామణీలో ఉన్న బంధాలన్నీ నిజమైనవేనా అని యువత ప్రశ్నించుకోవాలి. చెడ్డ వ్యక్తులతో స్నేహం కన్నా, అలాంటి నేస్తాలు లేకపోవడమే మంచిది. స్నేహితులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మనపై ప్రభావం చూపుతారు. నీ వ్యక్తిత్వం ఏంటో నీ స్నేహితుల్నిబట్టి తెలుస్తుందంటారు. స్నేహితులనే వారు ఒకరికొకరు మార్గదర్శనం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలి. మంచి మిత్రుడు సదా మన శ్రేయస్సు ఆకాంక్షిస్తాడు. చెడ్డపనులు చేయబోతే అడ్డుకొంటాడు.

మనలోని మంచి గుణాల్ని మరింతగా పెంపొందిస్తాడు. కష్ట, నిష్ఠురాల్లో బాసటగా నిలుస్తాడు అని అన్నాడు భర్తృహరి. స్వార్థపరుల్ని స్నేహితులుగా ఎంచుకొంటే తీవ్ర నష్టం తప్పదు. ఎవరిని స్నేహితులుగా ఎంపిక చేసుకోవాలో, వారితో ఎలా వ్యవహరించాలో, స్నేహ పరిమితులు ఏ మేరకు ఉంటాయో 'విదుర నీతి' వివరించింది. మంచి స్నేహితుడంటే మనకు ఆనందాలిస్తూ , మన కష్టాల్ని తీసివేసి, అభ్యున్నతిని హెచ్చు చేస్తాడు. స్నేహితులు క్షీర నీర న్యాయాన్ని పాటించాలి. పాలు తనలో కలగలిసిన నీటికి తెల్లదనాన్ని, రుచిని అందిస్తాయి.స్నేహితుడు తన ఉత్తమ గుణాల్ని నేస్తానికి పంచాలి. భావైక్యత, విశాల దృక్పథం, చిత్తశుద్ధితో కూడిన సంకల్పం... ఈ మూడింటి ఆధారంగా స్నేహం వర్ధిల్లుతుంది. ఎవరితో చెలిమి కూడదో మన విచక్షణపై ఆధారపడి ఉంటుంది......విజయీభవ.....

భయపడేవాడిని లోకం మరింత భయ పెడుతుంది. భయంతో కుంచించుకుపోయిన మనిషి జీవితంలో ఏదీ సాధించలేడు. భయానికి విరుగుడు సాహసం. ధైర్య సాహసాలున్న చోట అపజయానికి చోటుండదు. భయానికి ఎదురొడ్డి నిలబడటమే విజయానికి తొలి సోపానం.

నచికేతుడు పసిబాలుడు. విశ్వజిత్ యాగం చేసి తండ్రి బక్కచిక్కిన ఆవులను దానం చేయడం చూసి ఊరుకోలేకపోయాడు. నాన్నా.. నన్నెవరికి దానం చేస్తావు అని ప్రశ్నించాడు . కోపావేశంలో నిన్ను యముడికి ఇస్తాను అని నోరుజారాడు వాజశ్రవుడు. తక్షణం నచికేతుడు యమ సదనానికి బయలుదేరాడు. యముడు ఇంట లేడు. మూడురోజులు అలాగే ఎదురుచూస్తూ అక్కడే ఉండిపోయాడు. యముడు బాలుడి ధైర్యసాహసాలకు మెచ్చి వరం కోరుకొమ్మ న్నాడు. తన తండ్రిని క్షమించమని, యజ్ఞ ఫలం ఇప్పించమని కోరాడు. అగ్నివిద్య నేర్చుకున్నాడు. మూడో కోరిక క్లిష్టమైన మృత్యురహస్యం. యమధర్మరాజు నచికేతుడికి అగ్నివిద్య బోధించాక ఆత్మజ్ఞానివై జీవించమని తిరిగి భూలోకానికి పంపించాడు. పశ్చాత్తాపం చెందిన వాజశ్రవుడు కొడుకుకు పట్టంకట్టి విశ్రాంతుడయ్యాడు. తన ప్రేయసి, కాబోయే భార్య ప్రమద్వర, పాముకాటుకు గురి అయి ప్రాణాలు విడిచిందని విని, ఆమెను వెతుక్కుంటూ నాగలోకం వెళ్ళాడు. నాగరాజును ఒప్పించి ప్రమద్వరతో తిరిగి ఆశ్రమం చేరుకున్నాడు. సావిత్రి సత్యవంతుడి ప్రాణాల కోసం యముడిని మెప్పించి మూడు వరాలు పొందింది. అత్తమామలకు నేత్రాలు, పోయిన రాజ్యం, తండ్రికి పుత్రసంతానం ఇప్పించింది. దీర్ఘసుమంగళిగా దీవెన అందుకుని, తెలివిగా భర్తను దక్కించుకున్నది. పురాతనమైనా పురాణాలు నూతన ఆవిష్కారాలకు దారిదీపాలు...అన్న సత్యాన్ని ఈ మూడు ఉపాఖ్యానాలు చాటిచెబుతున్నాయి. భయం పోయాక సంకల్పబలం సంతరించుకోవాలి. పూర్వాపరాలు బాగా ఆలోచించి, తీసుకున్న నిర్ణయానికి కట్టుబడాలి. ఆటంకాలు, అవరోధాలు ముళ్లకంపల్లా దారికి అడ్డుతగులుతాయి. మనసును చిక్కబట్టి ఏకాగ్రబుద్ధితో ముందుకు సాగాలి. ఎదురైన సమస్యల నుంచి నేర్చుకున్న పాఠాలు ప్రగతిని మరింత వేగవంతం చేస్తాయి. కార్యసాధన ధ్యేయంగా ఉన్నంతకాలం, పట్టుదలతో ఎంతటి గడ్డు పరిస్థితులనైనా అధిగమిస్తే అవకాశం స్వాగతం పలుకుతుంది. ముఖ్యంగా నేటి యువతరం తెలుసుకోవలసిన వాస్తవం.ధైర్యం, సాహసం, సంకల్పం, ఏకాగ్రత, పట్టుదల, కార్యసాధనకు పంచప్రాణాలు. పంచపాండవులు అంతిమ విజయం సాధించిన విధంగా, పంచసూత్రాలను తు.చ. తప్పకుండా మనమూ ఆచరణలోనికి తెస్తే భయాలు తొలగుతాయి. జయాలు కలుగుతాయి. సాధించిన విజయం సజావుగా సాగాలంటే మరో రెండు శత్రు శిబిరాలను వశం చేసుకోవాలి. అహంకారం, మమకారం- అరిషడ్వర్గానికి వెన్నుదన్ను లాంటివి. చాపకింద నీరులా చేరి, మనల్ని పాతాళానికి అణచివేస్తాయి. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు విష కీటకాలు, అహంకారం వల్ల దుర్యోధనుడు, మమకారం వల్ల దృతరాష్ట్రుడు చెడ్డారు. రాగద్వేషాలే అన్ని అనర్థాలకు మూలకారణాలు. వాటిని జయిస్తే, జీవితమంతా విజయవంతంగా కొనసాగుతుంది. ఒక వస్తువు పట్ల మితిలేని అనురాగమే, మరో వస్తువుపట్ల ద్వేషాన్ని రగిలిస్తుంది. దాచుకున్న ధనం పట్ల అతి వ్యామోహం, దొంగల పట్ల భయాన్ని పెంచుతుంది. అభయమే విజయానికి స్వాగత తోరణం...మౌనవ్యాఖ్యా ప్రకటిత బ్రహ్మ - వివరణ పరమాత్మ మౌనం ద్వారా వ్యాఖ్యానించదగినవాడు. పరమాత్మ నిరాకారుడు, నిర్గునుడు సూక్ష్మతి సూక్ష్మం, సర్వవ్యాపి కనుక ఆయనను మాటలతో వర్ణించడం అసాధ్యం. నిశ్శబ్దమే ఆయనకు సరైన వర్ణన. మాటలు అణగిన చోట మిగిలేది బ్రహ్మమే. అంతే కాదు అసలు పరమాత్మయే మౌన వ్యాఖ్య అని కూడా చెప్పవచ్చు. పరమాత్మలాగే మన మనసు కూడా కంటికి కనిపించేది కాదు. అయినా వాడి మనసు వెన్న వాడి మనసు బండ రాయి అని అంటూ ఉంటాం. అలా ఎలా అనగలుగుతున్నాం. మనకు మనసు వెన్నలాగా, బండ రాయిలాగా కంటికి కనిపిస్తుందా, చేతికి తగులుతున్నదా లేదు. అతని వ్యవహరించే తీరును బట్టి చెప్పగలుగుతున్నాం. బాధలో ఉన్నవాడిని చూసి మనసు విలవిలలాడితే మనస్సు వెన్న అంటాము. బాధలో ఉన్న వాడిని సూటిపోటి మాటలు అంటూ రాక్షసంగా వ్యవహరిస్తే వాడి మనసు బండరాయి అంటాం. అంటే మనసు కంటికి కనిపించకపోయినా వాడి దేహం వ్యవహరించే తీరుని బట్టి మనసును తెలుసుకోగలుగుతుంది . అంటే అవ్యక్తమైన మనసు మౌనం వ్యక్తమైన దేహం దాని వ్యాఖ్య.అలాగే పరమాత్మ కూడా వ్యక్తావ్యక్త స్వరూపుడు. నిరాకారుడై అవ్యక్తంగా ఉండేది ఆయనే సాకారుడై సగుణుడై వ్యక్తంగా ఉండే ఈ జగత్తు ఆయనే అంటే అవ్యక్తంగా ఉన్న పరమాత్మ మౌనం. వ్యక్తంగా ఉన్న ఈ జగత్తు దాని వ్యాఖ్య కనుక పరమాత్మయే మౌనవ్యాఖ్య.....

**రేగళ్ల విజయ భాస్కర్ రెడ్డి, నవభూమి ప్రతినిధి**
**సత్తుపల్లి**

# రుణమాఫీపై మా వాగ్దానాన్ని నెరవేర్చాం

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబర్ 6, నవ భూమి ప్రతినిధి.** 27 రోజుల్లో 22.22 లక్షల రైతులకు చెందిన రూ.17,869 వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం...

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

రుణమాఫీ వాగ్దానంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దానిని నెరవేర్చలేదని... రైతులు రుణమాఫీకి ఎదురుచూస్తున్నారంటూ మహారాష్ట్ర ఎన్నికల సభలో విమర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రుణమాఫీని తమ ప్రభుత్వం ఏ విధంగా చేసిందో లేఖ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ వాగ్దానాన్ని నెరవేర్చింది...

క్షేత్ర స్థాయి పరిస్థితులను భిన్నంగా వచ్చిన మీ (ప్రధానమంత్రి) ప్రకటన వేదనకు, ఆశ్చర్యాన్నికి గురి చేసింది...

తెలంగాణలో రూ.2 లక్షల వరకు రైతులకు ఉన్న రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసింది..

తొలుత 2024, జులై 18న రూ.లక్ష వరకు రుణాలున్న 11,34,412 మంది రైతుల ఖాతాలకు రూ.6,034.97 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది...

తర్వాత జులై 30వ తేదీన 6,40,823 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.6,190.01 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది...

ఆగస్టు 15వ తేదీన 4,46,832 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.5,644.24 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది..

మొత్తం 22,22,067 మంది రైతులకు చెందిన రుణ ఖాతాలకు రూ.17,869.22 కోట్లు బదిలీ చేసింది.

27 రోజుల వ్యవధిలోనే 22,22,067 మంది రైతులను రుణవిముక్తులను చేశాం..

రైతులపై రుణ భారం లేకుండా చూడడంతో పాటు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకతలో పెంచడంలో వారిని బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనేందుకు రుణమాఫీనే నిదర్శనం..

రుణమాఫీ రైతులను బలోపేతం చేయడమే కాదు వారిలో నైతిక స్థైరాన్ని నింపుతుందని మేం గట్టిగా విశ్వసిస్తున్నాం.

రూ.2 లక్షలకుపైగా రుణాలు ఉన్న వారికి రుణమాఫీ వర్తింపజేస్తాం..

రూ.2 లక్షలకుపైగా ఉన్న మొత్తాన్ని రైతులు చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను మేం మాఫీ చేస్తాం...

రుణమాఫీ కోసమే మా ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు కేటాయించింది..

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలనే ఉద్దేశంతో రూ.31 వేల కోట్ల వరకు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాం.

తెలంగాణ రైతులకు మద్దతు నిలవాలని మీకు మీకు విజ్ఞప్తి చేస్తున్నాం..

రాష్ట్రంలో సాగు రంగంపై ఆధారపడిన వారు మోస్తున్న ఆర్థిక భారాన్ని ఉపశమనం కలిగించేందుకు సహకరించండి

రైతుల ఆత్మస్థైరాన్ని తగ్గించే బదులు మనం కలిసి వారిలో ఆత్మస్థైరం పెంపొందించేందుకు ప్రయత్నిద్దాం...

రైతుల రుణమాఫీకి చెందిన పూర్తి వివరాలను తెలంగాణ అధికారిక వెబ్‌సైటల్‌లో పూర్తి పారదర్శకతతో ఉంచాం...

రుణమాఫీ ద్వారా మా అంకిత భావాన్ని చాటుకున్నాం...

వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా రుణమాఫీ నిలుస్తుంది.

తెలంగాణలో రైతు సంక్షేమానికి మీ పూర్తి సహకారాన్ని కోరుతున్నాం....



# టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక

## టి.ఎన్జిఓస్ భవన్‌లో జాతరను తలపించిన ఐదోరోజు బతుకమ్మ

**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 6 :** టి.ఎన్జిఓస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అట్ల బతుకమ్మ వేడుక ఆదివారం అత్యంత ఘనంగా, వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ మిజమ్ముల్ ఖాన్ ఆదేశాల మేరకు టి.ఎన్జిఓస్ భవన్ లో ఆదివారం సాయంత్రం జిల్లా కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు పెద్దఎత్తున ఉత్సాహంగా, భక్తిశ్రద్దలతో పాల్గొని బతుకమ్మ గీతాలు ఆలపిస్తూ బతుకమ్మ ఆడారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభ సూచకంగా గౌరమ్మకు కుంకుమ, పసుపు సమర్పించి బతుకమ్మ వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి టిజిఈజెఏసి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, 54వ వార్డు కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణా సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకను నూతన ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మను ఘనంగా జరుపుకునే అవకాశం కలిపించినందుకు ఏలూరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు కృత్ణతలు తెలిపారు. జిల్లా అధికారుల సహకారంతో తెలంగాణాలో అత్యంత ప్రతిష్టత్మాకమైన బతుకమ్మ పండుగను జరిపేందుకు జిల్లా కలెక్టర్, టిఎన్జిఓస్ యూనియన్ కు అవకాశం కలిపించడం పట్ల తామంతా యావత్ ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి బతుకమ్మ వేడుకకు హాజరైన ప్రతీ ఉద్యోగికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొణిదెన శ్రీనివాస్, జడ్ జ య ు ఎ ా ల్ విజయకుమార్, ఎస్ లలిత కుమారి, కొమరగిరి దుర్గాప్రసాద్, పొట్టపెంజర రామయ్య, గుంటుపల్లి శ్రీనివాస్, తాల్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, బుసా చంద్రశేఖర్, పెద్దినేని రాధాకృష్ణ , రవిచంద్ర, కొప్పుల దిలీప్, సెర్ఫ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మన్ రావు, కందుల విజయ్, భవాని, వీణా, రవి, మన్మధరావు, ప్రవీణ్, శ్రావణి, తదితరు లు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుక ప్రతీ ఇంటి పండుగ...ఏలూరి... బతుకమ్మ పండుగ ప్రతీ ఇంటి పండుగ అని ఏలూరి పేర్కొన్నారు. టిఎన్జిఓస్ ఆధ్వర్యంలో భవన్ లో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, బతుకమ్మ విశిష్టత ను వివరించారు. ప్రతీ ఉద్యోగి భక్తితో, ఆనందంతో పాల్గొనే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.









# దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు-మధుయాష్కి

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** బిఎన్ రెడ్డి నగర్ డివిజన్లో వింజమూరు శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరై పూజలు నిర్వహించారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మా కుటుంబం సదాశివుడు, కుట్ట నరసింహ యాదవ్, ఉమేష్ గౌడ్, పాశం అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 6:** (నవభూమి ప్రతినిధి) దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీర్ వెంచర్ బాచుపల్లి విలేజ్ లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలోపాల్గొనిప్రజలుఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కొరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పద్మ రావు, ఎన్. ఎమ్. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జి. అశోక్, గోంగూలా నవీన్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.